# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 14, నవంబర్ 2023 | 8 పేజీలు


జిల్లా వ్యాప్తంగా

# అర్హత కలిగిన అభ్యర్థులు 72మంది

**నామినేషన్ల తిరస్కరణలో మొత్తం 27**

*జనగామ టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా జనగామ జిల్లాలోని మూడు నియోజక వర్గాలలో జరిగే ఎన్నికలకు



SCRUTINY REPORT OF NOMINATIONS IN JANGAON DISTRICT.

| Sl.No | No.& Name of the AC | Total No. of Candidates filed Nominations | Validly Nominations | Candidates whose nominations were |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | 098-Jangaon | 32 | 27 | 5 |
| 2 | 099-Ghanpur(stn) | 28 | 23 | 5 |
| 3 | 100-Palakurthy | 39 | 22 | |
| | Total | 99 | 72 | |

8 లో..

## గత పార్టీల చరిత్రను తెలుసుకొని.....

# ఓటు వెయ్యండి

### నర్సంపేట ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్







*నర్సంపేట (వరంగల్), ప్రభాతవార్త*

గతంలో రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీల చరిత్ర, అవి చేసిన అభివృద్ధి వైఫల్యాలను తెలుసుకొని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు అన్నారు. సోమవారం నర్సంపేటలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన కేసీఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు పరిణతి కావాలని ఆయా పార్టీల నాయకుల వెనుక ఉన్న చరిత్రను తెలుసుకొని ఓటు వేయాలన్నారు. దేశాన్ని, రాష్ట్రషాన్ని పాలించిన కాంగ్రెస్ చరిత్రను ఒకసారి అవగతం చేసుకోవాలన్నారు. నాటి పార్టీల పాలనలో కరువు కాటకాలు, ఆకలిచావులు, రైతు ఆత్మహత్యలు, కరెంటు కష్టాలు, మంచినీటి తిప్పలు, ఇలా ఎదుర్కొన్నామని తెలంగాణ వచ్చిన తర్వాత పదేండ్ల కాలంలో కరెంటు తిప్పలు తప్పాయని త్రాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయ




వివరాలు 2 లో..

# ఉల్లి.... కన్నీళ్లు

- రూ.80 పలుకుతున్న ఉల్లిగడ్డ ధర
- రోజు రోజుకూ పైపైకి ఎగబాకుతున్న రేటు
- ఇతర రాష్ట్రాల నుంచి తగ్గిన దిగుమతులు
- కొనలేని స్థితిలో సామాన్యులు

వివరాలు 2 లో..

*పరకాల- ప్రభాతవార్త*

కోయకుండానే ఉల్లి కన్నీళ్లు పెట్టిస్తోంది. నెల రోజుల క్రితం కిలో రూ.20 పలికిన ధర ప్రస్తుతం రూ.80 చొప్పున విక్రయిస్తున్నారు. దీంతో సామాన్య ప్రజల వంటలో ఉల్లిగడ్డల వినియోగం కొంత తగ్గించారు.



**వర్షాలతో దిగుబడి తగ్గడం, వచ్చిన పంట సైతం నాణ్యతగా లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు వ్యాపారులు పేర్కొంటున్నారు. రాభోయే రోజుల్లో ధర మరింత పెరిగే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.**

**దిగుమతి లేక...**

ఉల్లికి ప్రధానమైన మార్కెట్ మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతాలు. ఆ ప్రాంతం నుంచే ఉల్లిగడ్డ దిగుమతి అవుతుంది. గత అక్టోబర్ నెలలో ఉల్లిగడ్డ కిలో ధర రూ.20 నుంచి 30 వరకు ఉండగా ప్రస్తుతం రూ.50 నుంచి 70కి చేరింది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో ఉల్లిగడ్డల ధర హోల్‌సేల్ మార్కెట్‌లో ధర కొంత తక్కువ ఉన్నప్పటికి మార్కెట్‌లో మాత్రం అమాంతం పెరిగిపోయింది. నిత్యవసర సరుకుల ధరలు

8లో..

8 పేజీలో...

## కేసీఆర్ నాయకత్వంలో అన్నిరంగాల్లో

# అభివృద్ధి

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందంజ వేసిందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభిశృద్ధి గ్రామీణ నీటి పారుదల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. తొర్రూరులో జరుగబోయే భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇతర పార్టీల ముఖ్య నేతలు హాజరు కానున్నందున పెద్ద ఎత్తును సభకు తరలించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం పాలకుర్తి, దేవురుప్పుల మండల పార్టీ కార్యా లయంలో పార్టీ నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనని అన్నారు. తాను కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడం

# ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తతో విధులు నిర్వర్తించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**
**-భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సాధ్యమైనంత వరకు స్టేషన్ స్థాయిలోనే న్యాయం జరిగేలా పని చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి డిఎస్పీ అడ్లూరి రాములు, ఎస్సై స్వప్న కుమారిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో కేసులకు సంబంధించిన ఫైళ్లను, పలు రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారుల సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు న్యాయం చేసేలా కృషి చేయాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి తమ పరిధిలోని ప్రతి గ్రామం గురించి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలతో మమేకమై మరింత చేరువ కావాలని తెలిపారు. ప్రజా ఫిర్యాదులతో ఎలువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసు అధికారులకు సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిసరాలను, శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క విధి విధానాలను గురించి సూచించే 5ఎస్ విధానంను పిఎస్‌లో అమలు చేయాలని సూచించారు. అలాగే ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఎలక్షన్‌లకు సంబంధించి తగు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల నియమావళిని నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, ఎస్ఐ స్వప్న కుమారి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గత పార్టీల చరిత్రను తెలుసుకొని ఓటు వెయ్యండి

**మొదటి పేజి తరువాయి :**

వ్యవసాయ రంగం, ఇలా అన్ని రంగాలను అభివృద్ధి చేశామని తెలిపారు. కృష్ణాగోదారి నదులు పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రానికి గొంతు తడువని పరిస్థితి ఉండేదన్నారు. ప్రధాని మోడి ఉత్తరప్రదేశ్‌లో గంగానది ఉన్నప్పటికి ఆ రాష్ట్రంలో మంచినీటి కటకట ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలోనే మిషన్ భగీరథ పథకం ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చిన గనత దేశంలో తెలంగాణకే దక్కిందన్నారు. రైతులకు 24గంటలు ఉచితంగా కరెంటు ఇచ్చిన ఘనత మనదే అన్నారు. ప్రధాని మోడి రాష్ట్రమైన గుజారత్‌లో కూడా 24గంటల





కరెంట్ లేదన్నారు. రైతుబందు, రైతుబీమా, పెన్షన్ సౌకర్యం ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే కృషి చేశామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దరణి రద్దు చేస్తామని చెబుతున్నారని, రైతులకు మూడు గంటల కరెంటు చాలని చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని ప్రతి ఒక్కరు పట్టుదల ఉన్న నాయకుడికి తమ ఓటును వేయాలన్నారు. ఆలోచించి నిర్ణయం తీసుకుంటేనే ఐదేళ్లు సంతోషంగా ఉంటామన్నారు. వ్యవసాయ రంగంలో ఎంతో ఘననీయమైన అభివృద్ధి సాధించిన తెలంగాణలో ప్రతి సంవత్సరం 30 కోట్ల టన్నుల ధాన్యం పండిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా 750 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొంటున్నామన్నారు. దేశంలో తలసరి ఆదాయంలో మన రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 270 చెరువుల్లోకి నీరు అందిస్తూ రెండు పంటలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. రాభోయే ఎన్నికల్లో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుల మామమాటలకు తలొగ్గి భవిష్యత్‌ను ఆగం చేసుకోవద్దన్నారు. నర్సంపేటలోని పాఖాల చెరువుకు గోదారి జలాల కళ 60 ఏండ్ల సాకారమని దానిని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సాధించారన్నారు. వైద్యపరంగా చూస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చాక జిల్లాకో ఆసుపత్రి, జిల్లాకో మెడికల్ కాలేజి తీసుకొచ్చామని పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరిక మేరకు నర్సంపేటకు మెడికల్ కాలేజి మంజూరి చేశామని ఒక్క ఏడాదిలో తెలంగాణ ప్రభుత్వం పదివేల డాక్టర్లను ఉత్పత్తి చేసిందన్నారు. వితంతువులు, వికలాంగులు, వృద్దులు ఆదుకోవడానికి పెన్షన్ పథకాన్ని పెంచిన ఘనత తమదే అన్నారు. పెద్ది సుదర్శ న్‌రెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించాలని అందరు కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సభలో స్థానిక ఎమ్మెల్యేఅభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి, మంత్రి సత్యవథిరాథోడ్, ఎంపి మాలోతు కవిత, పసునూరి దయాకర్, బండ ప్రకాష్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనచారి, వీ.ప్రకాష్, గ్యాదరి బాలమల్లు, మాజీ ఎంపి అజ్మీర సీతారాంనాయక్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఐర్మన్ నాగెల్లి



వెంకటనారాయణగౌడ్, డివిజన్‌లోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాలుష్యంపై సీనియర్
# సిటిజన్స్ ప్రచారం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో దీపావళి సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా కాలుష్యం నివారణ అంశాలపై అసోసియేషన్ ముద్రించిన అవగాహన పత్రికలను టాస్కా రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కాలుష్యంపై అవగాహన పత్రికలను జిల్లాకేంద్రంలో, డివిజన్,మండల కేంద్రాల్లో ఇంటింటా టాస్కా ప్రతినిధులు పంచారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ డిల్లీలో పెద్ద ఎత్తున దీపావళి అనంతరం గత సంవత్సరం అక్కడి ప్రజలు అధిక వాయు కాలుష్యం ఏర్పడి ఇబ్బందులు పడ్డ విషయం గుర్తు చేశారు.గాలి,శబ్ద కాలుష్యంతో,శ్వాస సంబంధించిన సమస్యలు తప్పవని వైద్యులు సూచించిన సూచనలు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్‌రావు,ఉపాధ్యాక్షులు పిసి హన్మంత్‌రెడ్డి,బొల్లం విజయ్,ఎండి యాకూబ్,కార్యనిర్వాహక కార్యదర్శులు, పి.అశోక్‌రావు,కొయ్యడ సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శులు బొబ్బాటి కరుణ,రాజ్‌గోపాల్‌చారి,తదితరులు కాలుష్యంపై అవగాహన ప్రచార పత్రికలను పంచారు.



# ఉల్లి... కన్నీళ్లు

**మొదటి పేజి తరువాయి :**



ధరలు అకాశాన్ని అంటుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

**ఆహార పంటను ప్రోత్సహించాలి....**

రైతులు పత్తి, మొక్కజొన్న, వరి పంటలనే సాగు చేస్తున్నారు. ఆ తర్వాత కంది పంటలను సాగు చేస్తారు. ఉద్యానవనశాఖ అధికారులు ఉల్లిసాగు గురించి రైతులకు అవగాహన కల్పించకపోవడం, రాయితీపై విత్తనాలు అందించకపోవడంతోనే అన్నదాతలు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. రైతులు వాణిజ్య పంటలతో పాటు కూరగాయాలు, ఆకుకూరలు సాగు చేస్తే వినియోగదారులకు మేలు జరుగడంతో పాటు రైతులు ఆర్థికంగా లబ్ధిపొందే అవకాశం ఉంటుంది.

# అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు షాడో రిజిస్ట్రర్ నిర్వహించాలి

## జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ షాడో రిజిస్టర్ నిర్వహించాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.సోమవారం రోజున వీడియో సమావేశ మందిరంలో ఎఈఆర్ఓ,ఎంసిసి,ఎఫ్ఎస్టీ,ఎస్ఎస్టీ,టీమ్‌లతో సమావేశం నిర్వహించారు.అనుమతులు లేకుండా వాహనాలు ప్రచారం కోసం వినియోగిస్తున్నారని,ఎంసిఎంసి అనుమతులు లేకుండా కరపత్రాలు,ఫ్లెక్సీలు,స్టిక్కర్లు ప్రచారంలో పంపిణీ చేస్తున్నారని,ఆయా వాటిని పరిశీలించి అనుమతులు లేకుండా ఎన్నికల ప్రచారంలో వినియోగిస్తున్న వాటిని టీమ్‌లు పరిశీలించి చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రచారంలో వినియోగిస్తున్న వీడియో,ఆడియో క్లిప్పులని పరిశీలించాలని అన్నారు.మీ సేవా ద్వారా ధరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని అన్నారు.మద్యం,డబ్బు అక్రమ రవాణా జరుగకుండా నిశిత పరిశీలన చేయాలని అన్నారు.ఈ సమావేశంలో వివిధ నోడల్ అధికారులు,మండల స్థాయి నోడల్ టీమ్‌లు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు పరిశీలన

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల రూరల్,అర్బన్ మండలాల్లో ధరూర్,నర్సింగాపూర్, అంతర్గాం,వెల్దుర్తి సెర్ప్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎపియం వి.గంగాధర్ పరిశీలించడం జరిగింది.జిల్లా డిఆర్‌డిఓ ఆదేశాల మేరకు కొనుగోలు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని,ఎలాంటి సమస్యలు లేకుండా కొనుగోళ్లు నడుస్తున్నాయి,అలాగే పలు కేంద్రాల్లో తూకం వేసి,మిల్లులకు పంపియడం జరుగుతుందని,రైతులు మంచి సహకారం అందివ్వడం జరుగుతుందని అన్నారు.ఏమైనా సమస్యలు ఉంటే మండల సెర్ప్ అదికారులదృష్టికి తూసుకు రావాలి అని,అట్టి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.కొనుగోలు ప్రక్రియకి సంబంధించి పుస్తకాల నిర్వహణ,కేంద్రంలో మౌలిక సదుపాయాల గూర్చి కమిటీ వారితో కలిసి పరిశీలించడం జరిగింది.సిసిలు విద్యాసాగర్,గంగారాం,ఆయా కేంద్రాల విఓఏలు, రైతులు,కమిటీ సభ్యులు ఉన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం..

**-ధన్వాడలో మెగా క్రికెట్ టోర్నీ**

**కాటారం, నవంబర్ 13, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో డిపిఎల్(దేవేందర్ ప్రీమియర్ లీగ్) మెగా టోర్నీని ప్రారంభించారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహదేవపూర్, మల్హర్ రావు, మహముత్తారం, పలిమెల మండలాలకు సంబంధించిన క్రికెట్ క్రీడాకారులను ఒక వేదికగా ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం డిపిఎల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాగా ఇట్టి మెగా క్రికెట్ టోర్నికి మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు భూపెల్లి రాజు, తులిసేగారి దేవేందర్‌లు హజరై ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వం చేకూరుతుందని అన్నారు. అదేవిధంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, రాబోయే రోజుల్లో ఉన్నత చదువులు చదువుకునే వారి కోసం, కోచింగ్ తీసుకునేవారికి హైదరాబాద్‌లో పుట్ట మధు ఉచిత హస్టల్ సదుపాయాన్ని కల్పించారని తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని



యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ధన్వాడ మాజీ సర్పంచ్ తొంబర్ల వెంకటరమణ, ధన్వాడ ఉపసర్పంచ్ జంగిలి రమేష్, యూత్ అధ్యక్షులు ఏడుకొండలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండగోర్ల వెంకటస్వామి, మాజీ ఎంపిటీసీ కుమ్మరి అశోక్, వెంకటస్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి పండుగ

**కాటారం, నవంబర్ 13, ప్రభాతవార్త**



కాటారం సడ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, పలిమెల మండలాల్లోని ప్రజలు ఘనంగా దీపావళి వేడుకలను నిర్వహించుకున్నారు. దీపావళి వేడుకల సందర్భంగా ప్రతి ఇంటా దీపాలు వెలిగించి బాణసంచా కాల్చారు. మట్టి ప్రమిదలతో దీపావళి అత్యం పవిత్రమైనదని ఈప్రాంతంలో ఎక్కువగా మట్టి ప్రమీదలను విని యోగించారు. నోములు ఉన్నవారు నోములను కుటుంబ సమేతంగా కలిసి నోచుకున్నారు. సంబంధిత ఆల యాల్లో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహిం చుకు న్నారు. అదే విధంగా పిల్ల లు, పెద్దలు టపాకాయలు కాలుస్తూ సంబరాలు నిర్వహించుకు న్నారు. గతేడాదితో పోలీస్తే ఈ సంవత్సరం టపాకాయల ధరలు భారీగా పెరిగినట్లు పలువురు చర్చించుకున్నారు. అయినా కానీ కొనుగోలు దారులతో బాణసంచా దుకాణాలు కిటకిట లాడాయి. కాటారం మండల కేంద్రంలో మంథని ప్రధాన రోడ్డుకు ఇరువైపులా జనావాసా ల్లో బాణసంచా దుకాణాలు పెట్టడంతో ట్రాఫిక్‌తో పాటు అనేకమందికి తీవ్ర ఇబ్బందులు ఎదుర య్యాయి. ఒకవైపు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటని పలువురు మాట్లా డుకోవడం గమనార్హం. బాణ సంచా దుకా ణాదా రులు ఎలాంటి నిబంధనలు పాటించ కుండా, దొరికిందే కదా అని అడ్డగోలు ధరలకు టాపా సులు విక్రయించినట్లు మండల వాసులు చర్చించు కున్నారు. ఏదిఏమైనా కానీ అధికారులు ఇలా ప్రధాన రోడ్లవెంట బాణసంచా దుకాణాలకు ఎలా అనుమతులు ఇస్తారని జనం చర్చించు కోవడం గమనార్హం.

# భర్తను హత్యచేసిన భార్య..

**- వారం వ్యవధిలో హత్యకేసును ఛేధించిన పోలీసులు**

**- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు**

**-ఏసీపీ దేవేందర్‌రెడ్డి**



**బచ్చన్నపేట, నవంబరు 13 ప్రభాతవార్త**

:బచ్చన్నపేట మండలం కొద్వటూరుకు వెళ్లే దారిలో ఈనెల 8న జరిగిన హత్యకేసును పోలీసులు ఛేధించారు. ఈసందర్భంగా వ్యక్తి హత్యకు పాల్పడిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఏసీపీ దేవేందర్‌రెడినడ, నర్మెట సీఐ సాయిరమణ, బచ్చన్నపేట ఎస్ఐ సతీష్ సోమవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 8న బచ్చన్నపేట నుంచి కొద్వటూరుకు వెల్లే దారిలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెంది కనిపించారని గ్రామ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు ప్రారంభించగా మృతుడు ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికిచెందిన మైలారం ప్రకాష్‌గా గుర్తించినట్లు తెలిపారు. మృతుడు మైలారం ప్రకాష్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారని, ప్రకాష్ అతని భార్య బాలమణి మధ్య గొడవలు జరుగుతున్నాయని, అప్పటి నుంచి ప్రకాష్ తన భార్య బాలమనితో గత ఏడాది నుంచి వేరుగా ఉంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో బాలమణి తల్లి ఆలేటి పూలమ్మతో కలిసి ఉంటున్న బాలమణిని తరుచు కొడుతున్నాడని, చంపేసానతనని చెప్పి బెదిరిస్తుండగా బాలమణి తన భర్తను ఎలాగైనా చంపేయాలని నిర్ణయించుకుని ఆమెతల్లి పూలమ్మ సహకారంతో తనతో సన్నిహితంగా ఉంటున్న పాండు అనే వ్యక్తికి ఈవిషయమై వివరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా మద్యంలో మత్తుమందు కలిపి చంపేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారని, పాండు నిద్రమాత్రలు తీసుకరాగా వాటిని పౌడర్‌చేసి బాటిల్‌లో కలిపి పెట్టుకున్నట్లు తెలిపారు. కాగా, ప్రకాష్ తన భార్య పిల్లలను కలుపమని పాండును కోరగా ఇదే అదనుగా భావించిన పాండు తన ఎక్సెల్ బండిమీద ప్రకాష్‌ను ఈనెల 5వ తేదీన సిద్దుల గుట్టకు వెళ్దామని చెప్పి ప్రకాష్‌తోపాటు అతని భార్య బాలమణి, అత్త పూలమ్మలతో కలిసి ఆటోలో వచ్చి అక్కడ మద్యం తీసుకుని కొద్వటూరుకు వెళ్లే దారిలో ఆగి మద్యం తాగి భోజనం చేశారని, అక్కడే ప్రకాష్‌ను చంపివేద్దామని అనుకోగా పరిస్థితి అనుకూలించకపోవడంతో అక్కడినుంచి కొద్దిదూరంలో కొద్వటూరుకు వెల్లే కెనాల్ కాలువ వద్దకు ప్రకాష్‌ను తీసుకవెళ్లి అతనికి తెలియకుండా మద్యంలో నిద్రమాత్రల పౌడర్‌ను కలిపి అతనికి తాగించగా స్పృహతప్పి పడిపోయిన ప్రకాష్‌ను అతడి భార్య బాలమణి, పాండు ఇద్దరు కలిసి చున్నీతో ఉనివేసి హత్యకు పాల్పడినట్లు తెలిపారు. అతడు మృతిచెందినట్లు నిర్ధారించుకున్నాక పాండు తన టీవీఎస్ ఎక్సెల్ మీద అదేరోజు రాత్రి అక్కడినుంచి పారిపోయినట్లు తెలిపారు. ధనలక్ష్మీ రైస్‌మిల్ వద్ద పొదలలో ప్రకాష్‌ను చంపడానికి ఉపయోగించిన చేతికర్ర, చున్నీ పడేసి వెళ్లిపోయరని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు ప్రకాష్ సోదరుగు జంపన్నను ఈనెల 9న జనగామ మార్చురీలో తన అన్న శవంగా గుర్తించడంతో హత్యకు పాల్పడిన నిందితులను పోలీసులు వారంరోజుల్లో గుర్తించి విచారణచేపట్టినట్లు తెలిపారు. ఈసందర్భంగా ప్రకాష్‌ను హత్యచేసిన నిందితులైన బాలమణి, పూలమ్మ, గుజ్జాపాండులను అరెస్టుచేసి, వారివద్దగల చున్నీ, కర్ర, రెండు మొబైల్‌ఫోన్లు, ఒక టీవీఎస్ ఎక్సెల్ మోపెడ్‌ను స్వాధీనం

# ఎపిక్ కార్డులను త్వరగా పంపిణి చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్**

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

జిల్లాలో ఇంకా పంపిణి చేయకుండా మిగిలి ఉన్న ఏపిక్ కార్డులను త్వరితగతిన పంపిణి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తపట్నాయక్ తెలిపారు. సోమవారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎపిక్ కార్డుల పంపిణిపై ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఈ



సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 56753 కార్డులు ఉండగా ఎపిక్ కార్డులు పంపిణి కోసం పోస్టల్ డిపార్ట్మెంట్‌కు పంపించడం జరిగిందని వాటిలో ఇప్పటి వరకు 43200 ఏపిక్ కార్డులను పంపిణి చేయడం జరిగిందని మిగిలి ఉన్న వాటిని త్వరితగతిన పంపిణి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అడీషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్ల, కలెక్టరేట్ సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా రాహూల్



**మల్హర్‌రావు, నవంబర్ 13, ప్రభాతవార్త**

మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన మండల రాహూల్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూత్ జనరల్ సెక్రటరీగా నియమిస్తూ ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రాహూల్ మాట్లాడుతూ..నాపై ఎంతో నమ్మకంతో నాకు ఇట్టి పదవి అప్పగించి నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి, అడువాలపల్లి సర్పంచ్ బానోత్ రాజు నాయక్, జిల్లా కార్యదర్శి బానోత్ కిషన్, యూత్ నాయకులు దేవేందర్, రమేష్, నరసయ్య, శ్రీనివాస్, నర్సింగరావు, మేడం సతీష్, కుంట సదానందం, గాదం సత్యం, జోగర్ శంకర్, పులింటి అవినాష్, మేనం శ్రీనివాస్, రావుల ఆంజనేయులు, అడపా రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఎలక్షన్ అబ్జర్వర్

**కాటారం(మహదేవపూర్), నవంబర్ 13, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం లో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని కరీంనగర్ ఎలక్షన్ అబ్జర్వర్ యోగేష్ సుఖదేవ్ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అదేవిధంగా శ్రీ శుభానంద దేవి అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలను అందజేసి ఆశీర్వచనం చేసిన అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డీకొని వ్యక్తి మృతి

**ఖానాపురం, నవంబర్ 13, ప్రభాతవార్త**



ట్రాలీ ఆటో డీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన పెద్దనర్సిరెడ్డి(75) రోజు మాదిరిగానే ఈ రోజు కూడా మార్నింగ్ వాకింగ్ వెళ్లి తిరిగి వస్తుండగా వెనుకనుంచి వచ్చిన పాల ఆటో వేగంగా డీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని తమ్ముడు సంజీవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాధవ్ తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

**పెద్ది పరామర్శ..**

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నర్సిరెడ్డి భౌతిక కాయానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఇతని వెంట ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, ఉపసర్పంచ్ మేడిద కుమార్, మండల యూత్ ఇంచార్జి వడ్డె వెంకటేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దతండాలో పూరి గుడిసే దగ్ధం

**ఇనుగుర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త**



మండలంలోని చెట్లముప్పారం శివారు పెద్దతండాలో ఆదివారం విద్యుత్ షార్టుకు గురై తండాకు చెందిన జరుపుల మల్సుర్‌కు పూరి గుడిసే దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది.కాగ బాదిత దంపతులు తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- వీడియో సర్వేలైన్స్‌సిస్టమ్ ద్వారా తనిఖీ**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :

ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. సోమ వారం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఉన్న వీడియో సర్వేలైన్స్ సిస్టమ్ విభాగం, చెక్‌పోస్టుల వీడియో విభాగం, ఎన్నికల విభాగం, 1950, కంట్రోల్‌రూమ్, ఫ్లయింగ్‌స్క్వాడ్, సి విజిల్, ఎన్ఐసీ కంట్రోల్‌రూమ్ విభాగాలను జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీచేశారు. వీడియో సర్వేలైన్స్ సిస్టమ్, చెక్‌పోస్టుల కంట్రోల్‌రూమ్‌లను ఆయన ఆకస్మికంగా తనిఖీచేసి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఈసందర్భంగా ఆదేశించారు. చెక్‌పోస్టులలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడి తగు సూచనలు జారీచేశారు. ఎన్ఐసీలో ఉన్న ఫ్లయింగ్‌స్క్వాడ్, సి-విజిల్ కంట్రోల్‌రూమ్‌లో వీడియోలను తనిఖీచేశారు. ఎన్నికల నిర్వహణ, ఓటరు కార్డుల సమాచారం కోసం ఏర్పాటు చేసిన 1950, టోల్‌ఫ్రీ నెంబర్ ఎన్నికల విభాగం సంబంధించి ప్రజలనుంచి వినతులు పరిష్కారం త్వరగా పూర్తిచేయాలని, షిఫ్టుల వారీగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వచ్చిన ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. 12డీ ద్వారా చేసుకున్న పోస్టల్ బ్యాలెట్‌లను సంబంధింత రిటర్నింగ్ అధికారులకు వెంటనే పంపించాల న్నారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రతీ విభాగం వారు నిత్యం అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని, ఎలాంటి అలసత్వం వహించినా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, జిల్లా సమాచార వైజ్ఞానిక అధికారి రాంప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్, ఈ-డిస్టిక్ మేనేజర్ దుర్గారావు, సూపరింటెండెంట్ మన్సూరి తదితరులు పాల్గొన్నారు.

## రేపు మామునూరులో కాంగ్రెస్ బహిరంగ సభ

**– ముఖ్య అతిథిగా హాజరుకానున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి**



ప్రభాతవార్తప్రతినిధి– హన్మకొండ:

వరంగల్‌జిల్లా ఖిలా వరంగల్ మండలం మామునూరు లక్ష్మిపురం గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ఆశీర్వాద సభ మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.ఆర్.నాగరాజు సంయుక్తంగా తెలిపారు. హన్మకొండ ఎక్సైజ్ కాలనీలలోని ఎర్రబెల్లి స్వర్ణ నివాసంలో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల హామీలతో ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు తనకు పూర్తి స్థాయిలో తెలుసని నాగరాజు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ దళిత బంధు అనే పథకాన్ని తన సని హితులకు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. కుంటలు మిం గారని విమర్శించారు. నిజమైన దళితులకు లబ్ధి జరగలేదన్నారు. 14 చెరు వులు, మింగారని ఆరోపించారు.ఆరు గ్యారంటీ పథకాలతో నియోజకవర్గాన్ని మరింత అభి వృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి తనకు ఒక విజన్ ఉందన్నారు.

## గ్రామాల్లో పోలీసుల కవాతు



గూడూరు, నవంబర్ 13, ప్రభాతవార్త

మండలంలోని అయోధ్యా పురం, పొనుగోడు, బొల్లెపెల్లి గ్రామాల్లో గూడూరు పోలీసులు కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కొనసాగించాలని, ఓటర్లను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలకు పాల్పడే వారి పట్ల చర్యలు తీసుకుంటామని, ఓటర్లు ఎవరు భయప డాల్సిన పని లేదని, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగిం చుకోవాలని ప్రజలను కోరుతూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు గ్రామాల్లో ఈ కవాతు నిర్వహిస్తున్నట్లు గూడూరు సిఐ ఫణిధర్, ఎస్ఐ రాణాప్రతాప్‌లు తెలిపారు.

## అంబరాన్నంటిన దీపావళి సంబురాలు

పరకాల- ప్రభాతవార్త



పరకాలలో దీపావళి సంబరాలు అంబరాన్ని అంటాయి. కుల, మతాలకు అతీతంగా చిన్నా, పెద్దా, ఆడా, మగా అనే తేడా లేకుండా అందరు కలిసి దీపావళి పండుగను ఆదివారం పరకాలలో ఘనంగా ఆనందో త్సవాల మధ్యన జరుపుకు న్నారు. దీపావళి పండుగ సందర్భంగా వ్యాపారస్తులు సాయంత్రం లక్ష్మి పూజలు చేసి బాణాసంచా కాల్చారు. దీపావళి పర్వదినం సంద ర్భంగా పరకాల పట్టణం, అన్ని గ్రామా లలో ప్రజలు టపాసులు కాల్చుతూ ఆనం దోత్స వాలతో పండుగను జరు పుకు న్నారు. అరటి చెట్లతో పాటు మామిడి ఆకులను సంతలో సరుకుగా మార్చి జనం అవసరాన్ని సొమ్ము చేసుకున్నారు.

## వీధి వ్యాపారులను ఆదుకోవాలి



ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 13 ప్రభాతవార్త :

వీధి వ్యాపారులను ఆదుకునే విధంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ బీజేపీ పార్టీలు తమ మేనిఫెస్టోలో హామీ ఇవ్వాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు కేసీఆర్, కేటీఆర్, కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి, శ్రీధర్ బాబులకు లేఖ ద్వారా విజ్ఞప్తిచేశారు. కరోనా లాంటి విపత్కర పరిస్థి తులలో వీధి వ్యాపారుల కష్టాలను మీరు ప్రత్యక్షంగా చూశారు. అలాగే పెద్ద పారిశ్రామిక వేత్తలకు వ్యాపారులకు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు వీధి వ్యాపారులను కూడా పట్టించుకుని వారికి సహాయం చేసే విధంగా మీ మేనిఫెస్టో హామీ ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారులను ఆదుకోవడానికి స్వధారపథకం ద్వారా పదివేల రూపాయలు రుణాలుగా ఇస్తుంది కాబట్టి వీధి వ్యాపారులను ఆదుకోవడానికి రాష్ట్ర స్థాయిలో కూడా ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా రుణాలు ఇవ్వడం ప్రతి సంవత్సరం వీధి వ్యాపారులకు పెట్టుబడి సహాయం అందించే విధంగా మేనిఫెస్టోలో హామీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీది వ్యాపారులు సురేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 13 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ మూడవ, ఐదవ, సెమిస్టర్ పరీక్షలు 14వ తేదీ మంగళవారంనుంచి ప్రారంభమవుతున్నట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు. ఈ పరీక్షలు డిసెంబరు 8వ తేదీ వరకు నిర్వహించబడుతాయని ప్రిన్సిపాల్ వివరించారు.

## భాదితున్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

రాయపర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త



మండలంలోని బురహాన్‌పల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు బొంత యాకయ్య తల్ల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు, ఎంపిపి అనిమిరెడ్డి, సర్పంచ్ సూదుల దేవేందర్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి వేడుక

గూడూరు, నవంరబర్ 13, ప్రభాతవార్త



మండలంలో రెండు రోజుల పాటు దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంవత్సరం దీపావళి ఎప్పుడు జరుపుకోవాలనే దానిపై సందిగ్ధం ఏర్పడగా గత కొన్ని రోజులుగా పంచాంగ పండితులు, పురోహితులు చేసిన సూచనల మేరకు ఈనెల 12 ఈ వేడుకను ప్రారం భించారు. ద్వాపరయుగంలో లోకకంఠకుడైన నరకాసురుడనే రాక్షసుడిని హోరాహోరీ యుద్ధంలో శ్రీకృష్ణుడు, సత్యభామ సంహరించిన రోజును దీపావళిగా వేడుక జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న క్రమంలో ఆరోజు ప్రతి ఇంటి ఇల్లాలు విజయానికి సంకేతంగా కుటుంబ సభ్యులకు మంగళహారతులు పట్టే ఘట్టం కూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈక్రమంలో తొలిరోజు మంగళహారతులు పట్టే వేడుక జరగగా ఆ రాత్రి ఇళ్లముందు దీపాలు పెట్టారు. అన్ని గ్రామాల్లో ఈ దీపాలు అమావాస్య చీకటి తెరలను తొలిగించాయి. సందర్భంగా నరకాసురుడి భారీ కటౌట్‌కు సర్పంచ్ రమేష్‌నాయక్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్‌లతో పాటు పలువురు నిప్పంటింగా బాణాసంచాతో కటౌట్‌ను దగ్ధం చేసారు. చంద్రుగూడెం వాసులను ఈ వేడుక అలరించింది.

## ఎమ్మెల్యే కారును అడ్డుకున్న వారిపై కేసు నమోదు

గూడూరు, నవంబర్ 13, ప్రభాతవార్త

మండలంలోని అయోధ్యాపురం గ్రామం వద్ద మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కారును అడ్డుకొని ఆయన గన్‌మెన్‌ల విధులకు ఆటంకం కలిగించిన కేసులో అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులపై సోమ వారం కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఈనెల 12న మండలంలోని పొనుగోడు గ్రామంలో జరిగిన సర్పంచ్ వెంకన్న దశదిన కర్మ కార్యక్ర మానికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో ఈ యువకులు ఎమ్మెల్యే కారును అడ్డుకున్నారని, వారిని ఆపే ప్రయత్నంలో కారు దిగి వెళ్లిన ఎమ్మెల్యే గన్‌మెన్‌లను దుర్భాషలాడడంతో పాటు వారి విధులను అడ్డుకున్నట్లు గన్‌మెన్ లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు అయోధ్యాపురం గ్రామానికి చెందిన అనంతుల సందీప్, వానరాశి దుర్గాప్రసాద్, అమ్మపురపు పవన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## మెడిసిన్ విద్యార్థినికి పూర్వవిద్యార్థుల సాయం

గూడూరు, నవంబర్ 13, ప్రభాతవార్త

మెడిసిన్‌లో సీటు సాధించిన మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసీ విద్యార్థిని కొట్టెం కుసుమాంజలికి గూడూరు హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆర్థికసాయమందించారు. తన ప్రతిభతో మెడిసిన్ సీటు సంపాదించుకున్నప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో తన మెడిసిన్ కోర్సు పూర్తి చేయడం కోసం కుసుమాంజలి తన కుటుం బ సభ్యుల ద్వారా దాతల సాయం కోరింది. ఈక్రమంలో తొలుత ఆదివాసీ సంఘాలతో పాటు పులువురు ఆ గ్రామస్తులు ఆర్థికసాయమ oదించారు. కుసుమాంజలి పరిస్థితి తెలుసుకున్న గూడూరు ఉన్నతపాఠశాలకు చెందిన 1998 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆమె సాయమందించేందుకు ముందుకొచ్చారు.



ఈమేరకు తాము సేకరించిన రూ.1.15 లక్షలను కుసుమాంజలికి అందజేసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడిగె సతీష్, పూర్ణచందర్, పేరాల రాము, మందుల శ్రావణ్, కన్న వెంకన్న, శ్రీధర్‌శర్మ, సమ్మెట స్వామి, శ్రీనివాస్, సంపత్, మల్లయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే నా లక్ష్యం

-అయినా ప్రజా సంక్షేమమే నా తపన
-భావోద్వేగానికి గురైన పెద్ది
-ఆశీర్వదిస్తే ఐదేండ్లు రుణపడి ఉంటా

**నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమ సమయంలో కేసిఆర్ వెన్నంటి ఉంటూ చేసిన పోరాటంలో తాను ఎన్నో బాదలు పడ్డానని శారీరకమైన ఇబ్బందులు కూడా కలిగాయని అయినప్పటికి కేసిఆర్ ఆశీర్వాదం వల్ల నా తపన అంతా నియోజకవర్గ ప్రజల కోసమే అని నా ఆరోగ్యం క్షీణించినప్పటికి ప్రజసేవకే నా జీవితం అంకితమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి తన భావోద్వేగాన్ని వెల్లగక్కారు. సోమవారం పట్టణంలో జరిగిన ప్రజా ఆశీర్వద సభలో ఆయన మాట్లాడుతూ ఇంత కాలం తన మనసులో దాచుకున్న బాదను ప్రజలకు చెప్పుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆందోళన చేస్తున్న క్రమంలో పోలీసులు వాటర్ క్యాన్లతో తన కండ్లపై కొట్టగా ఒక కన్నుపోయిందని తనకు ఇప్పటికి ఒకటే కన్ను పనిచేస్తుందని ఇప్పటికి ఇట్టి విషయాన్ని తాను ఎవరికి చెప్పుకోలేదని ఎన్నో సంవత్సరాల నుంచి తన మనుసులో మాటను నా ప్రజలకు చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అదేవిధంగా ఉద్యమ సమయంలో పోలీసులు కొట్టిన దెబ్బలకు ఒక కాలు దెబ్బతిందని వారానికి రెండు రోజులు ఫిజియో థెరఫి చేయించుకుంటేనే నడవ గలుగుతానని ఆరోగ్య పరంగా తనకు ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికి ప్రజా అభివృద్ధే ద్యేయంగా ముందుకు పోతున్నానని అన్నారు. ప్రతి సారి ఎన్నికల్లో నన్ను మోసం చేసి ఓడించడానికే పన్నాగం పనుతున్నాడన్నారు. కేసిఆర్ ఇచ్చిన



ఒక్క అవకాశంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. గోదావరి జలాలను పాఖాలకు రప్పించి రైతుల కాళ్ల కడిగానని ఎస్సారెస్పి కాల్వ ద్వారా 56వేల ఎకరాలకు సాగునీరు, 13 చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టానని రాబిలో కూడా లక్షా 35వేల ఎకరాలు సాగులోకి తెచ్చానన్నారు. ఈ సభలో మంత్రి సత్యవథిరాథోడ్, ఎంపి మాలోతు కవిత, పసునూరి దయాకర్, బండ ప్రకాష్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనచారి, వీ.ప్రకాష్, గ్యాదరి బాలమల్లు, మాజీ ఎంపి అజ్మీర సీతారాం నాయక్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఐర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, డివిజన్‌లోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**భారీగా తరళిన జనం.**

నర్సంపేటలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు డివిజన్‌లోని పలు గ్రామాల ప్రజలు టిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు భారీగా హాజరయ్యారు. పట్టణంలోని సర్వాపురం శివారు మైదానంలో నిర్వహించిన ఈ సభకు జనాలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రజలు కూర్చోవడానికి వేసిన కుర్చీలు సరిపోక ఇండ్లపై కూడా భారీగా జనాలు కనిపించారు. సభ సక్సెస్ కావడంతో స్థానిక టిఆర్ఎస్ నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# భక్తిశ్రద్ధలతో దీపావళి వేడుకలు

**చెన్నారావుపేట, నవంబర్ 13, ప్రభాతవార్త**

దీపావళి పర్వదిన వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని వివిధ గ్రామాల్లో ప్రజలు బాణాసంచా పేల్చారు. అలాగే ఇండ్ల ముందు దీపాలు వెలిగించి భగవంతున్ని వేడుకు న్నారు. కాగా మరికొంత మంది కేదారీశ్వరస్వామి నోములు జరుపుకున్నారు. రెండు రోజుల పాటు ఈ వేడుకలు చేపట్టారు. అలాగే ఆలయాల్లో పూజారులు దీపావళి వేడుకలను వైభవంగా నిర్వహించారు.



# ఘనంగా దీపావళి సంబరాలు..భక్తి శ్రద్ధలతో ధనలక్ష్మి పూజలు



**రుదర్రంగి ప్రభాతవార్త :**

దీపావళి పండుగను ఆదివారం రుదర్రంగి మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వాపారస్తులు వారి వారి దుకాణాల్లో ధనలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను వారి కుటుంబ సభ్యులు, బంధువులకు అంద జేశారు. ఇంటింటా పిల్లలు, యువతీ యువకులు, పెద్దలు పటాకులు కాల్చి ఆనందోత్స హాలతో పండుగ సంబరాలు జరుపుకున్నారు. దుకాణాలు, ఇళ్లన్నీ రంగురంగుల విద్యుత్ దీపాలతో మిరుమిట్లు గొలిపాయి. దీపావళి పర్వదినం సందర్భంగా ఎంపీపీ గంగం స్వరూపరాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి గెలుపుకు సూచికగా దీపావళి జరుపుకోవడం జరుగుతుందనీ ఈ దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు కోరుకున్నారు.




## గిర్నిబావిలో గుర్తుతెలియని వ్యక్తుల చోరి

**దుగ్గొండి, నవంబర్ 12, ప్రభాతవార్త**



మండలంలోని గిర్నిబావిలో ఓ ఇంట్లో చోరి జరిగిన సంఘటన సోమవారం నెలకొంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన సరోజన ఇంట్లో ఒక్కరే ఉంటున్నార న్నారు. గత వారం రోజుల నుండి ఆరోగ్యం బాగా లేక హన్మకొండలో ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారన్నారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళంను పగల గొట్టారన్నారు. ఇంటిపక్కల వారు గమనించి సమాచారం ఇచ్చారన్నారు. ఇంటికి వచ్చే సరికి తాళం పగలకొట్టారన్నారు. ఇంట్లో ఉన్న బీరువా తాలం పగలకొట్టి అందులో నగదు రూ.28వేలు, ఒక గ్రాము ముక్కు పుడుక, ఒక గ్రాము పుస్తే, రూపాయలు 15వేల విలువగల నాలుగు తులాల వెండిగాజులు, మట్టెలు మొత్తం 41వేల విలువగల సొమ్మును ఎత్తుకెళ్లారన్నారు. దొంగతనం చేసిన వారిని పట్టుకోవాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## మావోల కట్టుదిట్టానికి ప్రత్యేక ప్రణాళిక ..!

-ఎన్నికలపై నిఘా నేత్రం పెట్టిన కేంద్రం
-ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు అధికారులతో సమావేశం
-సమస్యాత్మకమైన ములుగు జిల్లాలో ఎన్నికల పరిశీలకుల సందర్శన
-మేడారం దేవతలకు కేంద్ర అధికారులు మొక్కులు
-ఏజెన్సీ మండలాల్లో పర్యటించి విషయం తెలుసుకున్న వైనం
-కేంద్ర పరిశీలకులు అంజనీచక్రవర్తి



**మేడారం, ప్రభాతవార్త :**

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో విఘాతం కలిగించేందుకు దుష్ట శక్తులు వాళ్ళ పనులను చేయకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిఘా విభాగం ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. ఈ క్రమంలోనే నిఘా పరిశోధన కేంద్రం నుండి పశ్చిమ బెంగాల్‌కు చెందిన అంజనీ చక్రవర్తి మరో అధికారి వీ.కే.సింగ్ ములుగు జిల్లాలో పర్యటించారు. మేడారం సందర్శించి దేవతలకు పూజలు నిర్వహించారు. సమ్మక్క పూజార్లు ఇద్దరు అధికారులకు శాలువాతో సన్మానం చేశారు. ములుగు జిల్లాలోని సమస్యాత్మకమైన మండలాల్లో పర్యటించారు. ఇద్దరు అధికారుల బృందంలో ఒకళ్ళు ఐపీఎస్ కాగా మరొకరు ఐఏఎస్ అధికారిని పంపించడం ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు భద్రత పరమైన చర్యలను జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు. ప్రతి మండలంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి విఘాతం కలుగకుండా పోలింగ్ కేంద్రం చుట్టూ 141 సెక్షన్ విధించాలని సీఆర్‌పీఎఫ్ బలగాలను మొహరించినట్లు అయితే ప్రశాంతానికి నెలకొంటుందని అన్నారు. వాజేడు, కన్నాయిగూడెం, ఏటూరు నాగారం, మంగపేట, గోవిందరావుపేట, తాడ్వాయి, మండలాలకు చెందిన పోలీసు అధికారులతో సమావేశమై చర్చించినట్లు తెలిసింది. వీరి వెంట పస్ర సీఐ శంకర్, తాడ్వాయి ఎస్సై ఓంకార్‌యాదవ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు, సివిల్ పోలీసులు, వెంబడి ఉన్నారు.






## విద్యార్థులకు జిల్లాస్థాయి కళా ఉత్సవం పోటీలు

**-డీఈవో కె.రాము**

*జనగామ టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త :*

జిల్లా విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ కార్యక్రమాలను నేడు(మంగళవారం) జనగామ పట్టణంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము సోమవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. మండలస్థాయిలో నిర్వహించిన కళా ఉత్సవ్‌లో ప్రథమస్థానంలో నిలిచిన జిల్లాలోని 12మండలాల నుంచి మొత్తం వంద విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. శాస్త్రీయ గాత్రం, సంగీతం, నృత్యం అండ్‌జానపద గాత్రం, సంగీతం, నృత్యం, ఏకపాత్రాభినయం, 2డి ఆర్ట్, 3డి ఆర్ట్, క్రాఫ్ట్‌వర్క్ ఇలా మొత్తం పది విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతీ విభాగంనుంచి ఒక అమ్మాయిని, ఒక అబ్బాయిని మొత్తం 20మంది విద్యార్థులను ఈనెల 15, 16న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపిక చేస్తారని డీఈవో తెలిపారు.

## శ్రీసోమేశ్వరస్వామికి వెండి ప్రాణవట్టం తొడుగు

*పాలకుర్తి, నవంబరు 13 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారికి సుమారు మూడున్నర కేజీల వెండితో ప్రాణవట్టం తొడుగును భక్తులు సోమవారం సమర్పించినట్లు ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న తెలిపారు. పాలకుర్తికి చెందిన భక్తులు రామగిరి నాగరాజు, స్రవంతి, జనగామకుచెందిన పబ్బా నాగేశ్వర్‌రావు అన్నపూర్ణ, ముప్పారపు రాములు, హైమావతి, అయిత శ్రీనివాస్, అన్నపూర్ణ దంపతులు స్వామివారికి సుమారు రూ.2.50లక్షల విలువైన 3కేజీల 500గ్రాముల వెండి ప్రాణవట్టం తొడుగును సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పార్టీ నాయకున్ని పరామర్శించిన శ్రీధర్‌రావు

*చిల్పూర్, నవంబరు 13 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోలురవి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు వారి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందచేసి పరామర్శించారు. కార్యక్రమంలో కొయ్యడ రామదాసు, గుర్రపు వెంకటేశ్వర్లు, పిట్టల కిష్టయ్య, రంగు రమేష్, గొంగిడి కృష్ణమూర్తి, పల్లపు శ్రీనివాస్, పిట్టల కిట్టయ్య, వెంకట్రాజం, బండిబాలరాజు, మోతె రజనీకాంత్, రొడ్డ అంజయ్య, మోతెరాజు, రొడ్డసుధాకర్ పాల్గొన్నారు.



## కళాశాలలో ఘనంగా కాళోజీ వర్ధంతి

*నెల్లికుదురు, నవంబర్ 13, ప్రభాతవార్త*



తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా ప్రజాకవి రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంతం శ్రీనివాస రాం రాజా కాళోజీని గుర్తు చేసుకుంటూ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా కాళోజీ వర్ధంతిని నిర్వహించినట్లు కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ బంటు కవిరాజ్,ఎన్ఎస్ఎస్ నిర్వాహణ అధికారి మర్సకంట్ల అనీల్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాళోజీ రాజకీయ,సాంఘిక చైతన్యాల పరిహారం,కవిత్వం రాసి ప్రజాకవి,ప్రజల మనిషి,ఉద్యమం నడిపిన ప్రజావాది.మెత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజీ,పుట్టుక చావులు కాకుండా బతుకంతా తెలంగాణకిచ్చిన మహానీయుడుగా కొనియాడారు.ఆయన జననం 9 సెప్టెంబర్ 1914 కాగ 13 నవంబర్ 2002 ఆయన తుదిశ్వాస విడిచిన రోజును నేడు స్మరించకుంటూ వర్ధంతి వేడుకను జరుపుకని చిత్రపటాని పూలమాలలు వేసి,ఘననివాళ్ళుర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మహేందర్, సుధాకర్, యాకన్న,సతీష్,స్పందన అద్యాపకేతర సిబ్బంది సైదా, ప్రదీఫ్, ెక్కర్ల లక్ష్మన్,బొనగిరి గౌరీశంకర్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం తనిఖీ

*ఐనవోలు,ప్రభాతవార్త*



ఈ నెల 30వ తారీఖు జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఐనవోలు మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జార్వర్ శ్రీషణ్ముఖ రాజన్ సోమవారం తనిఖీ చేశారు.పోలింగ్ కేంద్రం నంబర్లు 166 నుండి 170 వరకు పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలు ఓటర్లకు అనుకూలంగా ఉన్న విషయాలపై ఆరాతీశారు. ముందుగా శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ విక్రమ్‌కుమార్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య,కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఏకలవ్య విద్యార్థులు

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 13 - ప్రభాతవార్త:*

జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలో సత్తాను చాటిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయినట్లు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత తెలిపారు. ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలో ప్రతిభను కనబరిచిన తమ పాఠశాల విద్యార్థులు గగనశ్రీ, దీక్షిత్‌లు నవంబర్ 16న ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయినట్లు పేర్కొన్నారు. ఎంపికయిన విద్యార్థులను చిత్రలేఖన శిక్షకుడు రమేశ్, ఉపాధ్యాయులు గౌతమి, సునిల్, సూర్యనారాయణ అభినందించారు.

## ప్రమాదవశాత్తు రైలుకింద పడి వ్యక్తి మృతి

*అశ్వాపురం,నవంబర్13,ప్రభాతవార్త.*



ప్రమాదవశాత్తు రైలుకింద పడి వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం ఉదయం మండల పరిధిలోని వెంకటాపురం సమీపంలో జరిగింది. మణుగూరు మండలం పగిడేరుకు చెందిన సున్నం పాపయ్య(35) సింగరేణి ఉద్యోగి వెంకటాపురంలోని బంధువుల ఇంటికివచ్చి ప్రమాదవ శాత్తు రైలుకింద పడి మృతిచెందినట్లు మృతుడి బంధువులు తెలిపారు.

## నేతకాని సమాజం పార్టీలకు అతీతంగా సిద్ధం కావాలి

**- రాష్ట్ర యూత్ అధ్యక్షులు గజ్జె రాజ్‌కుమార్**

*భూపాలపల్లి రూరల్, నవంబరు 13:*



నేతకాని సమాజం పార్టీలకు అతీతంగా సిద్ధం కావాలని ఆ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు గజ్జె రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 16 లక్షల జనాభా నుండి 20 లక్షల జనాభా కలిగి ఉంటారన్నారు. నిష్పత్తి ప్రకారం కుల గణన జరిగితేనే తమకు సరైన న్యాయం కలుగుతుందన్నారు. రాష్ట్రంలోనే మాదిగ కులస్తుల తరువాత అధికంగా నేతకాని కులస్థులే ఉంటారన్నారు. నేతకాని కులస్థులు కూడా ఎస్సీ కులస్తులేనని, కానీ, ఎప్పుడు కూడా తమకు సరైన ప్రాధాన్యత లేకుండా పోతుందన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న నేతకాని రైతులకు, ఏజెన్సీలలో గిరిజనులతో పాటు ఓన్నో సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న గిరజనులతో పాటు తమకు సైతం సమానంగా పోడు భూములకు పట్టాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రతా కల్పించాలని, గిరిజనులతో పాటు సమానంగా హక్కు కల్పించి నేతకాని సమాజానికి రాజకీయంగా సైతం అవకాశం కల్పించాలని కోరారు. ఇవన్నీ సాధ్యమవాలంటే కులస్థులంతా ఐక్యంగా ఉంటేనే సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా సమస్యల సాధనకు ప్రతీ ఒక్కరు నడుం బిగించాలని రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆయన వెంట నాయకులు ఆకుదారి మనోహర్, రాజేష్, స్వామి, సంతోష్, మధుకర్, మహేష్, వినయ్‌కుమార్, రజిని, సతీష్, శ్రీకాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ 11వ వార్షికోత్సవ వేడుక

*భద్రాచలం అర్బన్ ప్రభాతవార్త*

పట్టణంలోని చరన రోడ్డులో గల నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆఫీస్ నందు సోమవారం వృద్ధులకు, దివ్యాంగులకు 11వ వార్షికోత్సవ సందర్భంగా బట్టల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధి ఐటీసీ బిపిఎల్ కాంట్రాక్టర్ పాకాల దుర్గ ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాకాల దుర్గప్రసాద్ మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల నుండి భద్రాచలంలో వృద్ధులను, దివ్యాంగులను చెరదిసి వారికి ఆసరాగా నిలిచి ఆదుకుంటున్న విషయం విధితమే అని, అంతేకాకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్య భద్రాచలంఓల అనారోగ్యంతో ఉన్న వాళ్లకి ఆదరణ నోచుకునే వాళ్ళకి ఎంతోమందిని చేరదీసి వారికి అన్ని రకాలుగానూ నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అండగా నిలబడిందని కొనియాడారు. అందులో భాగంగా సోమవారం 100 మంది వృద్ధులకు, దివ్యాంగులకు బట్టల వితరణ అందజేసి సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలంలో డాక్టర్ ఉదయ్, నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు భీమపాక పెదరాజు, రిటైర్ట్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఈటే రాజేశ్వరరావు, వసంత, సంస్థ నిర్వాహకులు, కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వరరావు, పామరాజు తిరుమల రావు, కడాలి నాగరాజు, బిర్రు సుధాకర్, ధనలక్ష్మి, భీమపాక వెంకటరమణ, మండల రవికుమార్, వెంకటేశ్వరరావు, విశ్వేశ్వరరావు, ఈటి లక్ష్మి, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి

**మొదటి పేజి తరువాయి :**

కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం పాలకుర్తి, దేవురుప్పుల మండల పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనని అన్నారు. తాను



కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రారంభం కానీ ధాన్యం కొనుగోలు

### -నేరుగా మిల్లర్లకు చేరుతున్న ధాన్యం
### -కష్టాల్లో అన్నదాతలు

*చిట్యాల, నవంబర్ 13, ప్రభాతవార్త*

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి న ధాన్యం కొనుగోలు కేంద్రాలు నేటికీ ప్రారంభించకపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. ట్రాక్టర్ల సహాయంతో నేరుగా మిల్లర్లకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. భారీ వర్షాల కారణంగా రైతులు తమ పంట పొలాలను ఎంతో కష్టపడి, వ్యయ ప్రయాసాలకు ఓర్చి పంటలను పండించారు. ప్రతి ఏటా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి మద్ధతు ధర పొందేవారు. ఎన్నికల సాకుతో మండలంలో నేటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. కళ్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని రక్షించు కునేందుకు రైతులు గత ఏడాది అనేక పాట్లు పడ్డారు. ఆకష్టాలను భరించలేని రైతులు మిల్లర్లు కోత విధించినప్పటికీ ధాన్యాన్ని నేరుగా మిల్లర్లకు తరలించి విక్రయిస్తున్నారు. గత పది రోజులుగా మొగుళ్లపల్లి, టేకుమట్ల, చిట్యాల మండలాల రైతులు ధాన్యాన్ని మిల్లర్లకు తరలిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలో ధాన్యం



కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు రావాలి

### -కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు
### -జిల్లా వ్యాప్తంగా 168 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
### -జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.వెంకటేశ్వర్లు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపురెడ్డిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని



ఏర్పాట్లు పూర్తి చేసిందని, జిల్లా వ్యాప్తంగా 168 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందనీ, అవసరం మేరకు మరిన్ని సెంటర్‌లను ఓపెన్ చేయుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. రైతులు ఎఫ్‌క్యు నిబంధనల ప్రకారం నాణ్య మైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా లకు తీసుకు రావాలని 17శాతం తేమ ఉండేలా చూసు కోవాలని తాలు, రాళ్లు, మట్టి గుల్లలు లేకుండా చూసు కోవాలని తెలిపారు. ఏ.గ్రేడ్ ధాన్యానికి రూ.2203/-, బి.గ్రేడ్ ధాన్యానికి రూ.2183/- ధర ప్రభుత్వం నిర్ణయించి ఒదని, రైతులు ఇట్టి అవకాశాన్ని సద్విని యోగం చేసు కోవాలని అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చే టప్పుడు వారివెంట పట్టా దారు పాసు పుస్తకాలు, ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకు రావాలని అన్నారు. వరిధాన్యం కొనుగోలులో సెంటర్ నిర్వాహకులు ఎలాంటి అవక తవకలకు పాల్పడిన వారిపై తగు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నామినేషన్ల స్క్రూటి ప్రక్రియను పరిశీలించిన ఎస్.షణ్ముగ రాజన్

### సమస్యాత్మాక ప్రాంతాల్లో ఎన్నికలు సజావుగా జరగాలి
### రిటర్నింగ్ అధికారి రిజ్వాన్ బాషా షేక్

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 13, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరంలో ఎన్నికల సాధారణంగా పరిశీలకులు ఎస్. షణ్ముగ రాజన్ సోమవారం జిడబ్ల్యుఎంసిలోని వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి కొనసాగుతున్న నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జిడ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ల స్క్రూటీని నిర్వహిస్తున్నట్లు సాధారణ పరిశీలకులకు వివరించారు. వరంగల్



తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులు మొత్తం 38 మంది కాగా దాఖలైన నామినేషన్లు మొత్తం 51గా అందులో సోమవారం రిటర్నింగ్ అధికారి నామినేషన్ల స్క్రూటి ప్రక్రియలో ఆమోదించిన నామినేషన్లు మొత్తం 31 తిరస్కరించబడిన నామినేషన్లు 06 గా అధికారులు తెలిపారు. అనంతరం వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్ఓ, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, ఎసిపి బోనాల కిషన్‌లతో సమావేశమై తూర్పు నియోజక వర్గంలోని సమస్యత్మాక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు చేపడుతున్న పటిష్ట చర్యలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఆర్ఓ అనిస్ఉర్ రషీద్, అసిస్టెంట్ ఆర్ఓ ఇక్బాల్, ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్ వివిధ రాజకీయ పార్టీల నామిని ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



# కేసిఆర్ భారీబహిరంగ సభ ఏర్పాట్లును పరిశీలించిన ఎర్రబెల్లి

*ప్రభాతవార్త ప్రతినిధి హన్మకొండ*



ఈనె 14న తొర్రూరులో జరిగే ఎన్నికల ప్రచార భారీ బహిరంగ సభ స్థలాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొననున్నారు. భారీగా పార్టీ శ్రేణులు, ప్రజలకు సరిపోయే విధంగా ఏర్పాట్లను చేయాలని నిర్వాహకులు ఆదేశించారు. సభా స్థలం, ప్రజలు కూర్చునే స్థలం, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలని సూచించారు. మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# నామినేషన్ పత్రాల పరిశీలన

*ములుగు, నవంబర్ 13, ప్రభాతవార్త :*



ములుగు నియోజకవరం (109) పరిధిలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్ సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థుల సమక్షంలో అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు ఎన్నికల రిటర్నింగ్, ఐటిడిఏ పీఓ అంకిత్ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన అభ్యర్థులు 72మంది

**మొదటి పేజి తరువాయి :**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో జరిగే ఎన్నికలకు మొత్తం 99మంది నామినేషన్లు దాఖలు చేయగా సోమవారం జరిగిన నామినేషన్ల తిరస్కరణలో మొత్తం 27మంది అభ్యర్థులు తిరస్కరణకు గురి కాగా, 72మంది అభ్యర్థులు అర్హత కలిగి ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారులు తెలియచేశారు. స్క్రూటినికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. జిల్లాలోని మూడునియోజకవర్గాలలో భాగంగా జనగామ నియోజకవర్గానికి మొత్తం నామినేషన్ అభ్యర్థులు 32మంది నామినేషన్లు దాఖలు చేయగా స్క్రూటినీలో భాగంగా 5నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 27మంది అర్హత కలిగిన అభ్యర్థులుగా మిగిలారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి మొత్తం నామినేషన్ అభ్యర్థులు 28మంది నామినేషన్లు దాఖలు చేయగా తిరస్కరణలో 5గురిని తొలగించగా మిగతా 23మంది అర్హత కలిగిన అభ్యర్థులుగా గుర్తించారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి మొత్తం 39మంది నామినేషన్లు దాఖలు చేయగా అందులో 17మంది అభ్యర్థులను స్క్రూటినీలో తొలగించగా అర్హత కలిగిన అభ్యర్థులుగా 22మందిని గుర్తించినట్లు జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు.

